# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- ఆకులులేని అడవిలో జీవం లేని జంతువు. జీవాలను వేటాడుతుంది?

  **- దువ్వెన**

- ఎముకలు లేని జీవం, ఏటికి పోయింది?

  **- జలగ**

- కొనేటప్పుడు నలుపు. తినేటప్పుడు ఎరుపు. పారేసేటప్పుడు తెలుపు?

  **- పుచ్చకాయ**

## పెద్దల మాట



ఏదీ శాశ్వతం కాదని గ్రహించి.. స్వేచ్ఛగా జీవించడమే ఆనందం.

**- జిడ్డు కృష్ణమూర్తి**

## టంగ్ ట్విస్టర్స్



We all scream for ice cream.

## కనుక్కోండి



**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**



## హిందీ కథ

# మాట

**...✍ పత్తిపాక మోహన్**

**నసిరుద్దిన్** మాశానా రోజులకు ఆల్ల సొంతూరుకు వోయిండు. పట్నంల ఉంటడాయె! మనోడు గవర్నరు సాబును మాలెస్క సార్లు కలిశిండని, మాట్లాడిండని ఊరోల్లందరు ముచ్చట్లు వెట్టుకో వట్టిండ్రు. ఆ ముచ్చట ఆ నోట్లె.. ఈ నోట్లెకెల్లి ఊరంత దెలిశింది. ఈళ్ల సుట్టపాయినె ఒకాయినె.. ''అరె మియా! నువ్వు గవర్నరు సాబ్‌ను కల్శి మాట్లాడినవా?'' అంట అడిగిండు. ''అవు!'' అంట అన్నడు నసిరుద్దిన్. ''ఏం మాట్లాడినవు?'' అని మల్ల అడుగంగనే.. ''ఒకపారి నేను ఆయినెకు ఎదురంగ వోయిన. నన్ను సూశి.. 'అరే చల్! పక్కకు జరుగు!' అంట మాట్లాడిండు!'' అని శెప్పిండు నసిరుద్దిన్. గా ముచ్చటిన్న సుట్టపాయినె రొండు కండ్లు తేలేశిండు.



## మీకు తెలుసా?



బీచ్‌కు వెళ్లినప్పుడు చాలామంది చేసేపని.. అక్కడి ఇసుకతో ఇళ్లూ – గూళ్లూ కట్టడం. ప్రపంచవ్యాప్తంగా చాలామందికి ఈ అలవాటు ఉంటుంది. అయితే, ఇటలీ, స్పెయిన్ బీచ్‌లలో ఇలా ఇసుకతో నిర్మాణాలు చేయడం నేరమట. ఈ రెండు దేశాల్లో ఎవరైనా ఇసుకతో బొమ్మరిల్లు కడుతూ దొరికితే జరిమానా విధిస్తారు. ఈ విషయంలో పిల్లలకు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదట. కాకపోతే.. జరిమానాను వారి తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తారన్నమాట. అయితే, అక్కడికి వచ్చే పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకే.. ఈ నియమాన్ని పెట్టారట.

## పూరించండి



st__awb__r__y



wat__r__el__n

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## పద్యం - భావం

**నేరనన్నవాఁడె నేర్పరి మహిలోన**
**నేర్తునన్నవాఁడు నిందఁజెందు**
**ఊరకున్నవాఁడె యుత్తమ యోగిరా!**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** తెలివిగలవాడు తనకేమీ తెలియదని నిదానముగా మాట్లాడుతాడు. తెలిస్తే వాదిస్తారు. దానివల్ల అపకీర్తి రావచ్చు. కాబట్టి, తెలివిగలవాడు రుషిలా మౌనంగా ఉంటాడు. అదే తెలివి తక్కువవాడు.. తనకు అన్నీ తెలిసినట్లు నటిస్తాడు. చివరికి అపనిందలు పొందుతాడు.